## పోలింగ్ కేంద్రం సందర్శన



భీంపూర్ పోలింగ్ కేంద్రంలో ఎన్నికల అబ్జర్వర్ అశోక్ గోయల్

తాంసి(భీంపూర్), నవంబర్ 30: భీంపూర్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని శుక్రవారం రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ అశోక్ గోయల్ సందర్శించారు. అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ పెంపునకు కృషి చేయాలని ఆదేశించారు. అలాగే తాంసి మండలంలోని కప్పర్ల గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.

## ఓటింగ్‌లోనూ...తోడూ నీడగా...



బోథ్‌లో ఓటు వేయడానికి వస్తున్న వృద్ధ దంపతులు

బోథ్, నవంబర్ 30: బోథ్‌లోని ఉర్దూ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రానికి వృద్ధ దంపతులు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. భర్త కర్ర సాయంతో నడుచుకుంటు రాగా భార్య ఆయన చేతిని పట్టుకొని పోలింగ్ కేంద్రానికి తీసుకు వచ్చింది. ఇద్దరు తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. తోడూనీడగా ఇద్దరు కలిసి వచ్చి ఓటు వేసి ఆదర్శంగా నిలిచారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు కీలకం

సొనాల, నవంబర్ 30 : సొనాలలోని పోలింగ్ కేంద్రంలో ఎంపీపీ తుల శ్రీనివాస్ మండల నాయకులతో కలిసి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్క ఓటు కీలకమని తెలిపారు.



బోథ్: ఓటర్లకు సూచనలు ఇస్తున్న సీఐ భీమేశ్



తాంసి : పొన్నారిలో రాత్రి 8 గంటల వరకు పోలింగ్‌లో పాల్గొన్న ఓటర్లు

# 82.93 శాతం పోలింగ్

- ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు
- పొన్నారిలో రాత్రి 8 గంటల వరకు వరుస

బోథ్, నవంబర్ 30: రాష్ట్ర శాసనసభకు గురువారం జరిగిన పోలింగ్ బోథ్ మండలంలో ప్రశాంతంగా ముగిసింది. ఉదయం చలి తీవ్రతకు తోడు పొగమంచు పడడంతో మందకొడిగా ప్రారంభమైంది. తొమ్మిది గంటల తర్వాత పోలింగ్ పుంజుకుంది. యువకులు, వృద్ధులు, మహిళలు, రైతులు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. 33 గ్రామ పంచాయతీల పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ప్రజలు ఓటుహక్కు వినియోగించుకునేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. బోథ్ మండల పరిధిలో సీఐ భీమేశ్ ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. పెట్రోలింగ్ వాహనాలతో కేంద్రాలను సందర్శించారు. వృద్ధులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా కేంద్రాల వద్ద వీల్‌చైర్లు ఏర్పాటు చేయించారు. 5 గంటల వరకు నియోజకవర్గ వ్యాప్తంగా 82.93 శాతం పోలింగ్ నమోదైంది.

### బోథ్‌లో జడ్పీటీసీ...

బోథ్, నవంబర్ 30: బోథ్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో జడ్పీటీసీ ఆర్ సంధ్యారాణి ఓటుహక్కు వినియోగించుకున్నారు. అనంతరం నాయకులతో కలిసి సిరా చుక్క వేలును చూపించారు. ఓటింగ్ సరళిని పరిశీలించారు.

### గుడిహత్నూర్ మండలంలో 76 శాతం..

గుడిహత్నూర్, నవంబర్ 30 :గుడిహత్నూర్ మండలంలో 76 శాతం పోలింగ్ నమోదైంది. మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సరళిని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ పరిశీలించారు.



బోథ్: పొచ్చెరలోని పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు

### బజార్‌హత్నూర్ మండలంలో..

బజార్‌హత్నూర్, నవంబర్ 30 : బజార్‌హత్నూర్ మండలంలో మొత్తం ఓటర్లు 23178 ఉండగా 18126 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా76 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. అక్కడక్కడ సాంకేతిక లోపం వల్ల కొద్దిపాటి ఈవీఎంలు మొరయించడంతో అధికారులు ప్రత్యేక చొరవతీసుకొని వాటిని బాగు చేసి మళ్లీ ఓటింగ్‌ను కొనసాగించారు. మాజీ ఎంపీ గోడం నగేశ్ తన కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామం జాతర్లలో ఓటు హక్కును వినియోగించుకున్నాడు.

### భీంపూర్‌లో ..

భీంపూర్, నవంబర్ 30 : భీంపూర్ మండలంలోని 28 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండలంలో నాలుగు రూట్ల అధికారులు, సెక్టోరల్ అధికారులు విధులు నిర్వహించారు. భీంపూర్ పోలింగ్ కేంద్రాన్ని రాష్ట్ర ఎన్నికల పరిశీలకుడు అశోక్ గోయల్ సందర్శించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే తహసీల్దార్ నారాయణ, ఎంపీడీవో శ్రీనివాస్, సీఐ నరేశ్ పర్యవేక్షించారు.

ఇచ్చోడ, నవంబర్ 30 : ఇచ్చోడ, సిరికొండ మండలాల్లో శాసనసభ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సిరికొండ మండలం సుంకిడి గ్రామంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుస్రం నీలాదేవి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

తాంసి, నవంబర్ 30: మండలంలోని 17 పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 78 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. తాంసి, తలమడుగు మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ పరిశీలించారు. పొన్నారి గ్రామంలో రాత్రి 8 గంటల వరకు పోలింగ్ ఉత్సాహంగా కొనసాగింది. పోలీసులు పటిష్ట భద్రత కల్పించారు.



బోథ్‌లో ఓటు వేసి నాయకులతో కలిసి సిరాచుక్క చూపిస్తున్న జడ్పీటీసీ సంధ్యారాణి



బజార్‌హత్నూర్ :జాతర్లలో కుటుంబ సమేతంగా ఓటు వేసి బయటకు వచ్చిన మాజీ ఎంపీ నగేశ్ కుటుంబ సభ్యులు



ఇచ్చోడ : రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుస్రం నీలాదేవి



ఇచ్చోడ :దాబాలో ఓటు వేసేందుకు బైక్‌పై వస్తున్న వృద్ధురాలు



గుడిహత్నూర్: పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్



బజార్‌హత్నూర్ : వీల్ చైర్‌లో ఓటు వేయడానికి వస్తున్న వృద్ధురాలు



ఇచ్చోడ : సిరికొండలో విధులు నిర్వర్తిస్తున్న పోలింగ్ సిబ్బంది